# ప్రత్యూష

డా॥ కె. రవీంద్రబాబు

అర్ధరాత్రి పన్నెండు గంటల వరకు స్టేట్ లైబ్రరీలో ఏనాటమీ పుస్తకం (స్వంతది) తో కుస్తీ పట్టిన వంశీ మనోహర్‌కు బజారులోకి రాగానే చల్లగాలి స్పర్శ ప్రియురాలి పరామర్శలా మధురాతిమధురంగా తాకింది.

స్టాల్‌లో టీ తాగి స్కూటర్ మీద వెళ్తున్న క్లాస్ మేట్ శ్రీకాంత్—

"ఏరా వంశీ! నీ రూం దగ్గర డ్రాప్ చేయమంటావేం?" అంటే—

"వద్దురా! ఇలా నెమ్మదిగా నడిచి వెళ్తే వుండే హాయి స్కూటర్ రైడ్‌లో రాదు!" అంటూ ముందుకు సాగాడు వంశీ.

మెడికల్ కాలేజీలో ఒంటరిగా, ఎవరితోను జట్టు కట్టకుండా వుండిపోయింది వంశీ ఒక్కడే! అందుకే 'ఒంటరి పక్షి', 'వృద్ధపక్షి' అనే నిక్ నేమ్స్‌తో పిలుస్తారతన్ని చాటుగా!

మెడికోగా చేరకముందే అతడు లబ్ధప్రతిష్ఠుడైన రచయిత కావడంతో అతనికి, మిగిలిన క్లాస్ మేట్స్‌కు మధ్య ఏదో కనుపించని తెర అడ్డంగా వున్నట్లు ఫీలయ్యేవాడతను.

సన్నగా, పీలగా పాలిపోయిన ముఖం, అస్తవ్యస్తంగా వుండే జుట్టు, వంగబడి నడుస్తూ వుండే వంశీ రిపల్సివ్ పర్సనాలిటీ లోపల మధురం, మంజులం, మనోహరం అయిన వూహలతో నిరంతరం నిండివున్న మనసువున్నదని వూహించడం ఎవరికైనా కష్టసాధ్యమే!

అతని క్లాసులో దాదాపు సగం వున్న విద్యార్థినులలో ఏ ఒక్కరూ ఇంతవరకు అతనితో మాట్లాడ లేదు సరిగదా ఎదురుగా వస్తుంటే అతని వంక చూడకుండా తలపక్కకు తిప్పుకునేవాళ్ళు. అదే క్లాసులో అందంగాలేని అబ్బాయిలలో చాలమందికి గర్ల్‌ఫ్రెండ్స్ వున్నారు! వంశికి గర్ల్ ఫ్రెండ్స్ లేక పోవటానికి అనాకారితనమేకాక మరి కొన్ని లోపాలు కూడా కారణమైనాయి! ఆడ పిల్లలతో చొరవగా మాట్లాడి పరిచయం పెంచుకోలేకపోవటం ఒక కారణం!

రొమాంటిక్ నవలా రచయితగా అతని పేరు ఆంధ్రదేశం యావత్తూ మారుమోగిపోతూ వున్నది! అయినా అతని సహాధ్యాయినులలో ఏ ఒక్కరూ అతనితో మాట్లాడటానికి ఉత్సుకత చూపలేదింతవరకూ!

అతని బాహ్య రూపం సంగతలా వదలివేస్తే అతని మనసు మదనుడు నిత్యం సాము గరిడీలు చేసే వ్యాయామశాల!

రూపవతి, లావణ్యవతి, సుకుమారి అయిన ఓ అందాల రాశి కౌగిలిలో కరగిపోతున్నట్లు, ఆమె, తనూ కలసి రోజ్ గార్డెన్‌లో విహరిస్తున్నట్లు, కాశ్మీర్ డాల్ లేక్‌లో బోటు షికారు చేస్తున్నట్లు, బృందావన్ గార్డెన్స్‌లో చెట్టాపట్టాలేసుకుని పరుగెడుతున్నట్లు, వెన్నెల్లో తాజ్‌మహల్ ముందు అలౌకికానందానుభూతితో పరవశించి పోతున్నట్లు మధురతమ ప్రణయానందంలో మునిగిపోతున్నట్లు అతని మనసులో నిరంతర భావ ప్రకంపనలు చెలరేగుతుండేవి!

అతని వూహా సుందరి మొదట్లో రూపు రేఖలు లేకుండా వున్నా క్రమంగా ఒక ప్రత్యేక విశిష్ట రూపం దాల్చి మనసులో విహరిస్తున్నది.

అపురూప లావణ్యవతి అయిన ఆ వూహా సుందరి కనులు - ఆకర్ణాంత విశాలములై బెదిరిన ఆడలేడి కనులలా చలిస్తూ ఆమె మనసులోని మనోజ్ఞ భావాలను ప్రతిఫలించే దర్పణాలలా కన్పడేవి వంశికి!

అగాధ సముద్రాల లోతులను గుర్తు తెచ్చే ఆమె కనులలోనికి చూస్తూ గంటలతరబడి వుండిపోయే వాడు వంశి, పగటి కలలు కంటూ.

'సర్వభావాలను చూపులతో ప్రకటించగల యీ సౌందర్య రాశి నిజజీవితంలో నాకెదురైతే, ఆమె, నేను ప్రేమించుకుని వివాహమాడితే, అంతకన్నా నా జీవితంలో కోరుకోదగినదేమున్నది' అని వంశి ఎప్పుడూ అనుకుంటున్నాడీమధ్య.

లైబ్రరీనుండి తల వంచుకుని నడచి వస్తున్నప్పుడు అతని మనసులో ఆ వూహాసుందరి నిండివుండి గండు చేపల్లాంటి కనుదోయితో అతన్ని వీక్షిస్తున్నట్లు అనిపించసాగింది! మెర్క్యురీ లాంపు స్తంభం నీడలో వున్నదేమో ఆ అమ్మాయిని చూడలేదు వంశి.

వడివడిగా నడుస్తున్నాడేమో వంశి ఢీకొనగానే ఆ అదురుకు కిందపడిపోయిందా అమ్మాయి.

"అరే! చీకట్లో మిమ్మల్ని చూడలేదు, క్షమించండి" అంటూ కింద పడిన ఆమె వంక చూచాడు వంశి.

ప్రళయోత్తుంగ సముద్ర తరంగాల్లా ఆనంద తరంగాలు వంశి మనసులో ఎగసిపడ్డాయి!

ఆమె ఎవరోకాదు - తన వూహల్లో సుందరి - ప్రణయాధి దేవత - విశాలాక్షి - ధీరహరిణేక్షణ. ఏ లావణ్యరాసి కనపడితే తన జన్మ ధన్యమవుతుందను కున్నాడో ఆమె తన ఎదురుగా వున్నది.

'ఏనాటమీ చదివి చదివి అలసిన కనులు చెదరి మనసు భ్రమపడటంలేదుకదా?' అనుకుంటూ కనులు నులుముకుని మరీ చూచాడు వంశి.

సందేహంలేదు! ఆమె తన వూహా సుందరి! ఆనందం పట్టలేక

"మీరు! మీరు!"

"నేనే!" అన్నట్లు తలూపిందామె. అవధులు దాటిన ప్రేమావేశం వంశి మనసును నింపివేసింది.

"మీ పేరు?"

పూర్తిగా వికసించిన పద్మాల్లాంటి కనుదోయి నుండి మధుర భావతమములైన చూపులు అతన్ని ఆపాదమస్తకం పరికించాయి బదులుగా!

మరుక్షణంలో ఆ కనులలో ఏదో దైన్యం, దిగులుతో నిండిన చూపులు - వంశి మనసు కరగి పోయింది.

రోడ్డున సైకిల్ మీద వెళ్తున్న బీటు కానిస్టేబుల్ తలతిప్పి వూహాసుందరి వంక చూచి క్షణం ఆగి ఏమనుకున్నాడో ఏమో వెళ్ళిపోయాడు.


అర్ధరాత్రి సమయంలో నడి రోడ్డున ఆమె తనూ అలా వుండటం మంచిదికాదని తోచింది వంశికే.

"మీరు ఇలా ఒంటరిగా అర్ధరాత్రి సమయంలో ఇలా రోడ్డు మీద వుండటం మంచిదికాదేమో! మీ యిల్లెక్కడో చెప్పండి.

మీకు తోడుగా మీ యింటికి వచ్చి దిగ బెడుతాను".

బెదిరిన లేడి కనులలా ఆమె కనులు విపరీతంగా చలించాయి! తల అడ్డంగా తిప్పిందామె!

బేలగా చూస్తున్న ఆమెను ఇంకా ప్రశ్నించి



బాధించాలని అనిపించలేదు వంశికి.

ఆమె ఇంటి దగ్గరనుండి పారిపోయి వచ్చిందేమో? లేకపోతే ఇంత రాత్రి వేళ ఇలా వంటరిగా బజారులో ఎందుకుంటుంది?

"మీకు అభ్యంతరం లేకపోతే నా వెంటరండి! ఈ రాత్రికి నా గదిలో గడుపుదురుగాని!" అన్నాడు వంశి.

ఆమె చూపులలో అంతవరకు వున్న బేలతనం పోయింది!

తన ఆహ్వానం ఆమెకు అంగీకారమేనని తెలియగానే వంశి ముఖం వికసించింది.

"రండి!" అంటూ దారితీసాడు వంశి. అతని వెంబడే వచ్చిందామె.

వంశీ వుండే రూము వీధి చివరనున్న డాబాలో ముందువైపున వున్నది. అదృష్టవశాత్తు అతని రూం మేటు శశి వాళ్ళతాతకు వంట్లో బాగాలేకపోతే చూడటానికి వాళ్ళ ఊరు వెళ్ళాడు!

ఇంటావిడ రాత్రి ఎనిమిదింటికి పడుకుంటే తెల్లవారి ఎనిమిదింటిదాకా లేవదు.

"నీ గుండె బలహీనంగా వుంది! తగినంతసేపు నిద్ర పోకపోతే గుండె దెబ్బతింటుంది! నిద్ర మాత్రలు తప్పనిసరిగా వేసుకో" అని డాక్టరుగారు చెప్పారు, అందుకని వేసుకుంటాను నిద్ర మాత్రలు!" అంటుందామె.

"అసలే గుండె జబ్బుమనిషిని! ఏ నిముషాన ఏం ప్రమాదం ముంచెత్తు కొస్తుందోనని గది ఎప్పుడూ మెడిసిన్ చదివే అబ్బాయిలకే యిస్తా"నని అంటుందామె.

గది తలుపుతాళంతీసి.

"రండి! లోపలకు రండి!" అంటూ ఆమెను గదిలోకి తీసుకు వెళ్ళాడు.

కుర్చీలో అడ్డదిడ్డంగా పడివున్న పుస్తకాలను తీసి,

"కూర్చోండి" అన్నాడు.

ఆమె కుర్చీలో కూర్చోగానే—

"మంచినీళ్ళిమ్మంటారా?" అని అడిగాడు.

ఆమె తలూపగానే కూజాలోంచి నీళ్ళు గ్లాసులోకి వంపి యిచ్చాడు.

ఆ అమ్మాయి చూపులలో కనపడ్డదైన్యం, బేలతనం పోయి వాటిస్థానంలో సంతృప్తి, ఆనందం చోటు చేసుకున్నాయి.

కళ్ళ చివర కాంతి సంగీత గీతం కనపడింది.

పెదవులమీద తెల్లని నవ్వుల వీణల రవళులు వినపడ్డాయి. అంతవరకు ఊహార్ణవాల మీద ఉదయించే సుందరి రూపం ఆ క్షణాన సుందరం, సుమధురం, సురభిళం, సుమనోజ్ఞంగా రూపు దాల్చుకుని - అతన్ని కరుణించడానికి ఆకాశంనుండి దిగి వచ్చిన దివ్యాప్సరాంగనలా కిలకిలమన్నది.

ఇంతకాలం అతడు బతికిన ఏకాకి బ్రహ్మచారి బతుకులోని నిర్వేదం పోగొట్టడానికి అమృత కలశం చేత బట్టుకుని వచ్చిన భువన సమ్మోహినిలా కనపడిందామె!

ఆనందాబ్ధిలో తేలియాడుతున్న వంశి గొంతు పెకలించుకుని ఎలానో ఆమెతో అనగలిగాడు.

"నిత్యం నేను జీవిస్తున్నది నీ కోసమే! నా మదిలో నిరంతరం నిండివున్నది నీ రూపమే , నీవే నా హృదయాధి దేవతవు! కన్నుమూస్తే కలలలో కన్పించే కమనీయ రూపానివి. కన్ను తెరిస్తే కనపడక ఏడిపిస్తూ నీడలా నామనసును భ్రాంతి రూపంలో వెంటాడుతున్న దివ్యాంగనవు! నిన్ను కళ్ళారా చూడటంతో ఎండి మోడైన నా జీవితంలో అమృతం కురిసింది. వసంతం చిలకరించింది". వంశి నోటినుండి వెలువడిన వలపు తేనెమాటలకు వయ్యారంగా నవ్వింది అమ్మాయి. మంచి ముత్యాలు, మల్లెమొగ్గలు, మంచు బిందువులు దొర్లాయి.

"నీ పేరు?" ఆమెను మాటలలో దింపాలని అడిగాడు వంశి.

అమృతం చిలకరిస్తున్నట్లు చిరునవ్వు చిందిస్తున్న ఆమె ముఖం క్షణంలో పాలిపోయింది.

"ఆమె గతం గూర్చి ప్రశ్నించినప్పుడు యిలా విషాద ఛాయలు ముఖం మీద కారుమేఘాల్లా కమ్ముకుంటున్నాయి"! అనుకుని

"నిశీధాంధకారంలో నిర్వేదంలో కొట్టు మిట్టాడుతున్న నాపై ప్రత్యూష వనాంకురంలా వెలిసేదదీర్చావు. నిన్ను ప్రత్యూష అని పిలుస్తాను! ఏం?" అన్నాడు వంశి.

బదులుగా ప్రత్యూష ముఖంపై చిరునవ్వు చిరుమొలకలు వేసింది!

వంశికి తన క్లాసులోని అందమైన అమ్మాయిలు గుర్తొచ్చారు. 'వారిలో ఏ ఒక్కరూ యీమె కాలి గోటికి సరిరారు! నా జీవితంలో ఇంతవరకు యింత అందమైన అమ్మాయిని చూచి ఎరుగను!' అను కున్నాడు వంశి.

తన క్లాసులోని అందమైన అమ్మాయిలేకాదు అనాకారి ఎబ్బాసి ముఖాలు కూడా తనను కన్నెత్తి చూడరు!

తను ఎదురైతే కుష్ఠు రోగి ఎదురైనట్లు పక్కకు తప్పుకుంటారు! ఎదురుగా వున్నది రక్తమాంసాలున్న యువకుడనీ, అతని శరీరంలో ప్రవహించేది వుడుకు రక్తమనీ, అతను మనసులో ప్రతి నిత్యం కలలు కంటు వుంటాడనీ తెలుసుకోకుండా విషకీటకాన్ని తప్పించుకున్నట్లు తప్పించుకు తిరుగుతారు!

తమ నిర్లక్ష్యంవల్ల, అనాదరణవల్ల, అసహ్య ప్రవర్తన వల్ల వంశి మనసులో బడబానలం ప్రజ్వరిల్లుతుందని తెలియదు పాపం వారికి!

సహాధ్యాయినులు వంశి మనసులో రగిలించిన ఆత్మ న్యూనత అనే బడబానలం ప్రచండాగ్నిశిఖలా ప్రజ్వరిల్లుతూనే వుంది ఇప్పటివరకు.

అమృతం కురిపిస్తున్న అందాల సుందరి – ఇన్నాళ్ళు ఊహాలోక సుందరి ఇప్పుడు కనుంకెదురుగా తన గదిలో, తన కుర్చీలో కూర్చుని తనివిదీరా తనను వీక్షిస్తుంటే – వంశి మనసులో అప్పటివరకు గూడు కట్టుకున్న ఆత్మన్యూనతా భావం కరగి కన్నీరై స్రవించింది.

ప్రేమామృతం చిందిస్తున్న హృదయాధి దేవత ముందు మోకరిల్లి ఆమె చేతులు ముద్దిడుతూ

# పంచనామా

తలంబ్రాలు పోసిన దోసిలి

కిరోసిన్ గుమ్మరిస్తుంది
నుదుట తిలకం దిద్దిన వేళ్ళు
అగ్గిపుల్లి గీస్తున్నవి
పందిళ్ళు వేయించిన పెద్దమనిషి
పంచనామా రాయిస్తుంటే
ప్రభుత్వమూ ప్రకటించింది
స్టౌ పేలిందని!

—బోయ జంగయ్య

వుండిపోయాడు.

తను ముద్దిడుతున్నది తన వూహా సుందరి కోమల హస్తాలనే భావం వంశి మనసులోని ఇన్‌ఫీరియారిటీని, నిస్పృహను, నిర్వేదాన్ని, నిరామయులను పటాపంచలు చేసింది.

"ఈ ప్రపంచంలో నేనొక ప్రేమైక జీవిని, నాకొక ప్రేయసి వున్నది. నా ప్రేయసికన్న అందమైన యువతి భూలోకంలోనే లేదు" అనుకుంటుంటే ఆనందంతో హిమవన్నగ శిఖరాలను అధిరోహించింది వంశి మనసు!

తన తలను ఆమె వడిలో వుంచి వెక్కి వెక్కి ఏడ్వసాగాడు వంశి!

ఇన్నాళ్ళు జీవితంలో పొందిన పరాభవాలు, హృదయం మారుమూలల్లో దాగి గూడుకట్టుకున్న ప్రణాళ్లా సలుపుతున్న దిగుళ్ళు కరగి కన్నీరై స్రవిస్తున్నట్లు అతని కళ్ళనుండి నీరుకారసాగింది.

తన వొడిలోవున్న వంశి తలను కోమల పల్లవ హస్తాలతో నిమురుతూ వుండిపోయింది ప్రత్యూష!

ప్రేయసి మృదుస్పర్శ వంశి ఆవేదనను పల్లార్చకపోగా మరింతగా పెంపొందించింది.

చిరుతుంపరలతో మొదలైన వాన క్రమంగా ఉధృతమై ప్రళయ ఝుం ఝూ మారుతంతో కుండ పోత వర్షంగా మారినట్లు ఏడ్పులు, ఎక్కిళ్ళు, వంశి మనసును శరీరాన్ని కుదిపివేసాయి.

వంశి తలను పైకెత్తింది ప్రత్యూష! కుడిచేతి చూపుడు వేలితో అతని చుబుకాన్ని పైకెత్తి పుచ్చుకుని, ఎడమచేతితో చీరచెంగు చివర వుంచుకుని కన్నీరు చారికలను తుడిచింది!

కన్నీటితో తడిసిన వంశి పెదవులపై లేత నిమ్మగింజల్లా వున్న తామ్ర పల్లవాలతో మెల్లగా, బహుసున్నితంగా, చిరుగాలి స్పర్శ గుర్తొచ్చేలా ముద్దాడింది.

పసిపిల్లవాడిని గుండెలకు హత్తుకున్నట్లు వంశిని తన గుండెలకు హత్తుకుని అతని తల, వీపు నిమురుతూ వుండిపోయింది.

బల్ల మీద గడియారం ముళ్ళు తిరగటం మానివేసాయి! కాలం స్తంభించింది!

కలల సుందరి కౌగిలిలో కరగి స్వర్గలోకానందాలను చవిచూచాడు వంశి.

అనుభవరహితుడైన వంశిని ఆనందార్ణవపు అంచుల వరకు విహరింప జేసింది ప్రత్యూష. చాలాసేపు న్నాదు — ఆనంద పారవశ్యంలోంచి మగత నిద్ర లోకి జారుకున్నాడు వంశి.

*** ***

వారేయ్? నిహా... ఆ మొద్దు నిద్ర? తొమ్మిది గంటలైనా నిద్ర లేవవు?" బలవంతంగా కుదుపుతూ అరిచాడు శశి.

ప్రత్యూష పరిష్వంగ సుఖం హాంగోవర్‌లో వున్న వంశి హఠాత్తుగా లేచాడు.

"ఒరే యి! గది తలుపు తెరిచి వుంచావు! టైంపీస్ లేదు!" శశి గావుకేకలకు కళ్ళు నులుముకుంటూ లేచాడు వంశి.


బల్లమీద టైంపీస్ లేదు! అలమరలో నోట్ల దొంతర లేదు!

"ఏమిట్రా అలా చూస్తావు? నీ మంచం మీద ఆ సంపెంగ పూవెక్కడిది? రాత్రి నీకు మోహినేమయినా తారసపడిందేమిటి?"

"ఓ! మోహినా?"

"అవును! అర్ధరాత్రి దొంగతనంగా వచ్చే అమ్మాయిల్ని వెంబడించి వెంటపడ్డ తెల్లవారు దేరిందంది చేతపుచ్చుకు పెట్టింది.

కొంపదీసి నీకు ......" *




346 Printed and Published by K.L.N.Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor: Puranam Subrahmanya Sarma